మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

- 70ఏండ్లలో ఒక్క మెడికల్ కళాశాల తేలే..
- వారానికి ఒక్కసారి తాగునీరొచ్చేది..
- తెలంగాణ వచ్చాక జిల్లాకో మెడికల్ కళాశాల ఇచ్చాం..
- పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి సాగునీరందించాం..
- జడ్చర్ల వంద పకడకల దవాఖాన ప్రారంభోత్సవంలో ఆరోగ్య శాఖ మంత్రి టి హరీశ్‌రావు
- పాల్గొన్న ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల

# కరువు.. వలసలు..

# పాలమూరుకు మీరిచ్చిన బహుమానం..!

**70 ఏండ్లు పాలించి కరువులు, వలసలను పాలమూరు జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం బహుమతిగా ఇచ్చిందని ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అధ్యక్షతన 100పడకల దవాఖాన ప్రారంభోత్సవ వేడుకలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు వాల్యానాయక్, ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి ఆయన ఆయన పాల్గొని ప్రసంగించారు. లక్ష్మారెడ్డి వైద్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడే వందపడకల ఆసుపత్రి మంజూరు చేసుకున్నారని, కరోనా, పెద్ద నోట్ల రద్దు కారణంగా కాస్త ఆలస్యమైందని నేడు రూ.30 కోట్లతో అత్యాధునిక వసతులతో ప్రారంభించుకున్నామని చెప్పారు. దవాఖాన నిర్మాణానికి సొంత జాగా భూమి కూడా ఇచ్చాడని గుర్తుచేశారు. బాలానగర్‌లో సైతం 30పడకల ఆసుపత్రి ప్రారంభమైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు బట్ట కాల్చి మీద వేస్తారని విమర్శించారు. లక్ష్మారెడ్డి కృషి, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తపనతో రాష్ట్రంలో తొలి మెడికల్ కళాశాల మహబూబ్‌నగ్‌కు మంజూరు చేశామని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు ఇంకా పదేండ్లు ఉన్నా ఒక్క మెడికల్ కళాశాల కూడా తేచ్చేవారు కాదన్నారు. ఈ జిల్లాకు చెందిన చాలా మంది గతంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా ఉండి ఒక్క కళాశాల కూడా ఎందుకు తేలేదని ప్రశ్నించారు. నేడు మన పిల్లలకు ఇక్కడే వైద్య విద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం కూడా అందుతుందన్నారు.**

***మహబూబ్‌నగరన్ ప్రతినిధి, మే27, ప్రభాతవార్త :***

గత నెలలో 8, ఈ నెలలో 9 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రారంభించుకున్నామని తెలిపారు. ఉమ్మడి పాలనలో రాష్ట్రంలో 20 మెడికల్ కళాశాలలు ఉండేవని, ఇప్పుడు తెలంగాణలో 50 కళాశాలలు ఉన్నాయన్నారు. త్వరలో అచ్చంపేటలో 100పడకల దవాఖాన ప్రారంభిస్తామన్నారు. అలంపూర్, కొల్లాపూర్, కొడంగల్, షాద్‌నగర్, మక్తల్‌కు వంద పడకల దవాఖానలు మంజూరయ్యాయని, దేవరకద్రకు కూడా శాంక్షన్ చేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో కురువు, వలసలు, ఆకలి చావులు..గంజి కేంద్రాలు ఉండేవన్నారు. లక్షలాది మంది ముంబాయికి వలస వెళ్లేవారని గుర్తుచేశారు.

**తెలంగాణ ఆచరిస్తది..**

దేశం అనుసరిస్తది అనే స్థాయిలో నేడు రాష్ట్రం ఎదిగిం దన్నారు. కేసీఆర్ లేకుండే మీకు పదవులు వచ్చేవా..టీపీసీసీ కేసీఆర్ పెట్టిన భిక్ష అని, కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చునా..మీకు పదవులు వచ్చునా అని ప్రశ్నించారు. ఈ జన్మలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడివి అయతుండివా అని రేవంత్‌రెడ్డిపై ఫైర్ అయ్యారు. తెలంగాణ తెచ్చి..నేడు అభివృద్ధి బాటలో నడిపి..హక్కుల కోసం ఢిల్లీలోనూ కొట్లాడుతున్నది బీఆర్ఎస్ పార్టీ స్పష్టం చేశారు. పాలమూరు, కాళేశ్వరం ప్రాజెక్టులపై కేసులు, గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదులు చేసింది నిజం



దవాఖానను ప్రారంభిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాదా అన్నారు. కాంగ్రెస్ నేతలు దశాబ్ది ఉత్సవాలు నిర్వహించమని ఫెయిల్యూర్ అని కార్యక్రమాలు చేపడుతామని అంటున్నారని, ఎందులో ఫెయిల్ అయిందో చెప్పాలని ప్రశ్నించారు.

**లక్ష్మారెడ్డి నిజాయితీ, క్రమశిక్షణ కలిగిన నేత..**

ఉద్యమం కోసం రాజీనామా చేయాలని నాడు కేసీఆర్ పిలుపునిస్తే తెలంగాణలో ఏకైక ఎమ్మెల్యే..క్రమశిక్షణ, పార్టీ, లీడర్ కేసీఆర్‌పై నమ్మకం ఉన్నవాడు, పదవి కంటే తెలంగాణ ముఖ్యమని రాజీనామా చేశాడు కానీ..కాంగ్రెస్ వాళ్లు ఒక్కరైనా చేశారా అని ప్రశ్నించారు. జడ్చర్లకు వైద్య ఆరోగ్య శాఖ నుంచి ఏం కావాలన్నా ఇస్తానని లక్ష్మారెడ్డి తనను అడగడం కాదు..ఆర్డర్ వేయమని చెప్పానని మంత్రి ఈ సందర్భంగా తన విధేయతను సాటిచెప్పాడు. అనంతరం ఎంపీ మన్నె శ్రీని వాస్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పరిపాలనా విధానం దేశానికే ఆదర్శ మన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు.రెడ్డి కులానికి తలవంపులు తెస్తున్న రేవంత్‌రెడ్డి...నీకు తెలంగాణలో ఎక్కడా అవకాశం లేదని చెప్పారు. నువ్వు పెద్ద చీటర్ అని దుయ్యబట్టారు. విజన్ ఉన్న నేత కాబట్టి నేడు ఎక్కడా చూసినా



దవాఖానలో వసతులను పరిశీలిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

ధాన్యపు రాసులతో దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందన్నారు. ఇది కండ్లకు కనిపిస్తలేదా కాంగ్రెస్ నాయకులకు అని అన్నారు.

**ఎన్ని కరోనాలొచ్చినా తెలంగాణకు ఏం కాదు...**

అనంతరం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 70ఏండ్లు అధికారంలో ఉన్నదెవరు,కరువు, వలసలకు కారకులెవరని,అంతా బాగుంటూ 14లక్షల మంది వలసలు ఎందుకు పోయారని కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. చదువకోవడానికి స్కూళ్లలేవని ఉమ్మడిజిల్లాలో కేవలం 30బీసీ,ఎస్సీ,ఎస్టీ, హాస్టళ్లు ఉండేవన్నారు.తెలంగాణ వచ్చాక ఇప్పుడు 110గురుకులాలు ఉన్నాయన్నారు.

**గతంలో ఇన్ని అవార్డులు ఎప్పుడైనా వచ్చాయా..** దేశ స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా మన జిల్లా నుంచే రెండు ఎంపికయ్యాయని గుర్తుచేశారు.పాలమూరులో హోటళ్లలో ఎక్కడైనా నీళ్లు అడిగితే చాయ్ తాగితేనే నీళ్లిస్తాం అనే వాళ్లని, నేడు ఆ పరిస్థితి ఉన్నదా..బిందెల కొట్లాటలు ఎక్కడైనా కనిపిస్తున్నాయా అని మహిళలను ప్రశ్నించారు. నీళ్ల బిందెలకు సొట్టలు ఉంటుండే అని మహబూబ్‌నగర్‌లో నీళ్ల కోసం వెళ్లి ట్యాంకర్ కింద పడి ఓ మహిళ చనిపోయిన దుస్థితి ఉన్నదని గుర్తు చేసి ఆవేదన వ్యక్తం చేశారు.



కొన్ని ప్రాంతాల్లో నీళ్లు లేవని పెండ్లి చేసుకోవడానికి పిల్లను కూడా ఇచ్చే పరి స్థితి లేకుండే అన్నారు. గతంలో ఉమ్మడి జిల్లాలో ఒక్క ఐసీయూ లేకుండే.. నేడు ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాల ఉన్నది. అనుబంధంగా జిల్లా దవాఖా నలు ఉన్నాయని చెప్పారు. దేశంలో జిల్లాకో మెడికల్ కళాశాల ఉన్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అని చెప్పారు. కరోనాలాంటి వ్యాధులు ఎన్ని వచ్చినా ఏం కాకుండా కేసీఆర్ దూరదృ ష్టితో వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని చెప్పారు. దేశం మొత్తం మీద 94లక్షల ఎకరాల్లో పంటలు పండితే తెలంగాణలోనే 56 లక్షల ఎకరాల్లో పం ట లు పండాయని తెలిపారు. నేడు దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగామని, దేశం మొత్తం కరువొచ్చినాతెలంగాణకు ఏం కాదన్నారు. తెలంగాణకు, పేదలకు దేవుడులాంటి వ్యక్తి సీఎం కేసీఆర్ అని..అంతటి గొ ప్ప వ్యక్తిని ఇష్టారీతిగా మాట్లాడడం ఎంత అహంకారమని, సంస్కారహీ నమని అది ఆయన విజ్ఞతకే వదిలేస్తు న్నామని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు.

మహేంద్రనాథ్, సురవరం ప్రతాపరెడ్డి లాంటి మహోన్నతులు పుట్టిన ఈ గడ్డపై ఇలాంటి వారు ఉండడం జిల్లాకే అవమానమన్నారు. కుల,మతాల పేరుతో దూషించడం సరికాదని గొర్రెల్లుచ బర్రెలు కాస్తారా.. చేపలు పడతారా అంటూ దూషించడం ఎంతవరకు సమంజసమన్నారు. సోషల్ మీడియాలో కూడా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఎప్పటికప్పుడు కార్యకర్తలు తిప్పికొ ట్టాలని చెప్పారు. ఎవరెన్ని అడ్డకులు సృష్టించినా జిల్లా నుంచి పేదరికం తరిమికొడతామని, నిరక్షరాస్యతను రూపుమాపుతామని, కుల అసమా నతలను తొలగిస్తామని,కర్వెన, ఉదండాపూర్ ప్రాజ క్టులకు నీళ్లు పారించి, సస్యశ్యామలం చేస్తామని స్పష్టం చేశారు. అంతక ముందు వంద పడకల దవాఖానను - మిగతా2లో..

## దశాబ్ధి అవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి...

**-జూమ్ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 27 ప్రభాతవార్త:**జూన్ 2న తెలంగాణ అవిర్భావ దినోత్సవంతో పాటు 21 రోజుల పాటు నిర్వహించే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జూన్ 2న నిర్వహించే తెలంగాణ అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడంతో పాటు దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. అవిర్భావం దినోత్సవానికి సంబంధింత అధికారులు తమకు కేటాయించిన బాధ్యతల వారిగా పూర్తి చేయాలన్నారు. ఉత్సవాల్లో భాగంగా 3వ తేదీన రైతు దినోత్సవం ఉంటుందని, రైతు వేదికల్లో సంబురాల్లో నిర్వహించాలన్నారు. 4న పోలీస్ శాఖ ద్వారా సురక్ష దినోత్సవం, 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవం, 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, 7న తెలంగాణ సాగునీటి దినోత్సవం, 8న ఊరూరా చెరువుల పండుగా నిర్వహించి సామూహిక భోజన కార్యక్రమం, 9న తెలంగాణ సంక్షేమ సంబురాలు, 10న సుపరిపాలన దినోత్సవం, 11న తెలంగాణ సాహిత్య దినోత్సవం, 12న తెలంగాణ రన్ పోలీస్ శాఖ, 13న తెలంగాణ సంక్షేమ దినోత్సవం, 14న తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం, 15న తెలంగాణ పల్లె ప్రగతి, 16న పట్టణ ప్రగతి, 17న గిరిజనోత్సవం, 18న తెలంగాణ మంచినీళ్ల పండుగ, 19న తెలంగాణ హరితోత్సవం, 20న తెలంగాణ విద్యా దినోత్సవం, 21న తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం, 22న అమరుల సంస్మరణతో దశాబ్ది ఉత్సవాలు ముగుస్తాయని తెలియజేశారు. ప్రతి శాఖ తమ శాఖకు సంబంధించి దశాబ్ది ఉత్సవాలను పకడ్బందిగా నిర్వహించేందుకు నోడల్ అధికారులను నియమించుకోవాలని ఆదేశించారు. జూమ్ మీటింగ్‌లో అదనపు కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



జూమ్ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## జూన్ 15లోపు పద్మ అవార్డులకు

## దరఖాస్తు చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,మే 27 ప్రభాతవార్త :** 2024 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించబడే పద్మ అవార్డుల కోసం జూన్ 15లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ప్రభుత్వం నుండి భారతదేశం కొత్త అడ్రస్ ఎంట్రీని పేర్కొన్న ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రెటరీలు, కార్యదర్శులు అందరూ తమ ఆధీనంలోని శాఖల అధిపతుల నుంచి ప్రతిపాదనలు పొందేందుకు ఏర్పాట్లు చేయాలని, నామినేషన్లు ఏవైనా ఉంటే వాటిని సూచించిన ప్రొఫార్మాలో పంపాలని తెలిపారు. 2023 జూన్ 15 లేదా అంతకు ముందు, గణతంత్ర దినోత్సవం 2024 సందర్భంగా పద్మ అవార్డుల కోసం కథన రూపంలో (గరిష్టంగా 800 పదాలు మాత్రమే) ప్రకటనతో, వెబ్‌సైట్ హెచ్‌టిటిపి// పద్మఅవార్డ్సు.జిఒవిలో పేర్కొన్న నిర్దేశిత మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ప్రతిష్టాత్మక అవార్డుల కోసం నామినీల అనుకూలత గురించి దాని వెనుక వివరణాత్మక పరిశీలన, దాని సిఫార్సుల కోసం స్క్రీనింగ్ కమిటీ ముందు ఉంచడానికి వీలుంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జర్నలిస్టుల హితమే మా అభిమతం..!

**హామీ ఇచ్చిన మేరకు అర్హులైన జర్నలిస్టులందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు**

**మహబూబ్‌నగర్ జర్నలిస్టులకు డబుల్‌బెడ్ రూం ఇండ్ల పట్టాల పంపిణీ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 27 ప్రభాతవార్త :** జర్నలిస్టులకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వారి సంక్షేమం కోసం రూ.100కోట్ల నిధి ఏర్పాటు చేసిన ఎకైక రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా మహబూబ్ నగర్ జర్నలిస్టులకే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయిస్తామని చెప్పిన ప్రకారంగా అర్హులైన జర్నలిస్టులందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లపట్టాలను పంపిణీ చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు. శనివారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో 155 మంది జర్నలిస్టులకు ఇంటి పట్టాలను మంత్రి సతీసమేతంగా హాజరై అందజేశారు. ఈసందర్భంగా జర్నలిస్టులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. తాను కూడా జర్నలిజం చదివానని, జర్నలిస్టుల కష్టాలు, బాధలను దగ్గరనుంచి పరిశీలించానని తెలిపారు. నిత్యం జరిగే సంఘటనలు, వార్తలను, విశేషాలను, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తమ పత్రికలు,టివి ఛానళ్ల ద్వారా ప్రపంచానికి తెలిసేలా చేసే జర్నలిస్టులకు సొంత ఇంటి కల అనేది ఎంతో కష్టంతో కూడుకున్నదని అన్నారు. వారికి సొంత ఇంటిని అందజేసి వారంతా కుటుంబంతో సంతోషంగా ఉండేలా తమవంతు సహకారం అందించేందుకు ఇండ్లు కేటాయించి అండగా నిలుస్తున్నామన్నారు. విలేఖరులు అనారోగ్యం బారిన పడిన అనేక సందర్భాల్లో వారికి అండగా నిలిచామన్నారు. అచ్చంపేటకు చెందిన ఓ జర్నలిస్టు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా ప్రభుత్వం 30 లక్షల వరకు ఖర్చుపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఎనుగొండ, మౌలాలి గుట్టవద్ద నిర్మించిన డబుల్ బెడ్‌రూం కాలనీలకు సమీపంలో బైపాస్ రోడ్డు వస్తుందని, అక్కడ ఓ పెద్ద కమ్యూనిటీ హాల్ కూడా నిర్మిస్తామని తెలిపారు. పాఠశాలతో పాటు ఇతర



ఇండ్ల పట్టాలు పొందిన జర్నలిస్టులతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మౌలిక వసతులన్నింటిని కల్పిస్తామన్నారు. ఆదర్శవంతంగా జర్నలిస్టు కాలనీని తీర్చిదిద్దుతామన్నారు. అమరరాజా పరిశ్రమ, ఐటిపార్కు నుంచి జర్నలిస్టు కాలనీకి నేరుగా చేరుకునేలా రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రస్తుతం 155 మంది జర్నలిస్టులకు ఇండ్లు కేటాయించామని ఇంకా ఎవరికైనా మిగిలిపోయి ఉంటే వారందరికి కూడా కేటాయిస్తామని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. 2014కు ముందు తర్వాత మహబూబ్‌నగర్‌లో జరిగిన అభివృద్ధిని గమనించి ప్రజలకు తెలియజేసే బాధ్యత జర్నలిస్టులదేనన్నారు.

**మంత్రిని ఘనంగా సత్కరించిన జర్నలిస్టులు....**

తమ చిరకాల వాంఛ అయిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు చేయడంతో మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్‌ను జర్నలిస్టులు పూలమాలతో ఘనంగా సత్కరించారు. మిఠాయి తినిపించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు సీనియర్ జర్నలిస్టులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనివార్య కారణాల వల్ల ప్రజావాణి రద్దు : కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,మే27 ప్రభాతవార్త:** 29వ తేదీ సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం అనివార్య కారణాల వల్ల రద్దు చేయడమైనదని ప్రజలు ఎవరూ కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాలపై జిల్లా అధికారులతో సమావేశం, సోమవారం ఉదయం 10 గం.లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విడియో కాన్ఫరెన్స్ ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు ఎవరు కూడా కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని విజ్ఞప్తి చేశారు.



## ఆసుపత్రి ప్రారంభోత్సవంలో మార్పు...

**ఈ నెల 30న మంత్రి హరీష్‌రావుతో 100 పడకల ఆసుపత్రి ప్రారంభం**

**అచ్చంపేట, మే 27 ప్రభాతవార్త:**ఈ నెల 29న అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించేందుకు రాష్ట్ర మంత్రి వర్యులు వైద్య ఆరోగ్య శాఖ తన్నీరు హరీష్‌రావు హాజరు కానుండగా అనివార్య కారణాల వల్ల ఈ నెల 30న మంగళవారం రోజుకు వాయిదా పడింది. 30వ తేదీ మంగళవారం ఆసుపత్రిని ప్రారంభించేందుకు మంత్రి హరీష్‌రావు హాజరు కానున్నట్లు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు.



## యూ టర్న్ తీసుకున్న వనపర్తి జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

**- బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని.. మంత్రితో కలిసి పని చేస్తానని ప్రకటన**

**- సమాచారం లోపం వల్లే మంత్రితో విభేదాలు..**

**వనపర్తి ప్రతినిధి,మే27,ప్రభాతవార్త:** వనపర్తి జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి యూటర్న్ తీసుకున్నాడు. గత నెలలో స్థానిక ఎమ్మెల్యే వ్యవ సాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డితో ఆత్మ గౌరవం చంపుకొని పనిచేయలేక బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన లోక్‌నాథ్‌రెడ్డి శనివారం బీఆర్ఎస్‌లోనే ఉంటానని మంత్రి నిరంజన్‌రెడ్డి నాయకత్వంలో పని చేస్తానని చెప్పుకొచ్చారు. మంత్రిపై కారాలు మిరియాలు నూరిన జడ్పీ చైర్మన్ సడన్‌గా యూటర్న్ తీసుకోవడంపై జిల్లాలో సర్వత్రా ఆసక్తి నెలకొంది. మంత్రి నిరంజన్‌రెడ్డి జడ్పీ చైర్మన్‌పై కేసులు పెట్టిస్తారని భయంతోనే లోక్‌నాథ్‌రెడ్డి తిరిగి అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.శనివారం జడ్పీ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి మాట్లాడుతూ.... తాను బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని, కొత్త జిల్లాల ఆవిర్భావం తరువాత వనపర్తి మొదటి జడ్పీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినందువల్ల మంత్రి నిరంజన్‌రెడ్డి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపి ఆదర్శవంతమైన జడ్పీ పాలకవర్గం అన్న పేరును తీసుకొస్తానని వనపర్తి జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి తెలిపారు. సమాచార లోపం వల్ల మంత్రి నిరంజన్‌రెడ్డికి తనకు గ్యాప్ ఏర్పడిందని, అందువల్ల తాను రెండు నెలల క్రితం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం జరిగిందని, అప్పటి నుండి ఏ ఇతర రాజకీయ పార్టీలో చేరకుండా తటస్థంగా ఉన్నానని ఆయన అన్నారు. వనపర్తి జడ్పీ తొలి పాలకవర్గాన్ని ఆదర్శవంతంగా నిలబెడదామని సహచన జడ్పీటీసీ సభ్యులందరి కోరిక మేరకు బీఆర్ఎస్ నాయకులు మిత్రులతో జరిగిన చర్చలతో కేవలం సమాచార లోపం వల్లే తమకు విభేదాలు తలెత్తడం జరిగిందని గుర్తించామన్నారు. అందుకోసం వీటన్నింటిని పక్కకు పెట్టి ఎప్పటికీ పార్టీలోనే ఉంటూ మంత్రి సహకారంతో జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. - మిగతా2లో..



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

- ప్రజల సమస్యలే నా సమస్యలుగా భావిస్తా...
- ఆపదలో ఆదుకోవడమే నా లక్ష్యం...
- అచ్చంపేటలో కమలం జెండాను ఎగురవేస్తాం...
- అచ్చంపేట బీజేపీ నియోజకవర్గ నాయకులు దేవినేని సతీష్ మాదిగ

## నా ఆత్మ విశ్వాసమే నన్ను గెలిపిస్తుంది....

**అచ్చంపేట, మే 27 ప్రభాతవార్త:**నల్లమల్ల ప్రాంతంలో అన్ని విధాలుగా వనరులు ఉన్నప్పటికి ఈ ప్రాంతంలో జీవిస్తున్న ప్రజలు నేటికి వలస జీవులుగానే మారుతున్నారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో మనుషులను బ్రతికించే ఔషధ గుణాలు కలిగిన వనమూలికలు అందుబాటులో ఉన్నప్పటికి వాటిని సేకరించి ప్రజలకు వైద్యం చేసేందుకు ఏ ఒక్కరు కూడా ముందుకు రాకపోవడం బాధకరం. ప్రజల సమస్యలను పరిష్కరించి వారికి అండ దండగా ఉండి వారి ఇంట్లో కుటుంబ సభ్యులుగా మిగిలి వారి సమస్యలను నా సమస్యలుగా భావించి ప్రజల ఆధారాభిమానాలను చురగొని రానున్న ఎన్నికల్లో వారి అభిమానం, నా ఆత్మ విశ్వాసమే నన్ను గెలిపిస్తుందని, అచ్చంపేటలో కమలం జెండాను ఎగురవేయడం ఖాయమని అచ్చంపేట బీజేపీ నియోజకవర్గ నాయకులు దేవినేని సతీష్ మాదిగ అన్నారు. 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అచ్చంపేట ప్రాంతం అభివృద్ధికి అమడదూరంలో ఉందని, అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో ఈ ప్రాంత ప్రజలకు వైద్యాన్ని అందించేందుకు 30 పడకల ఆసుపత్రి ఉన్నప్పటికి ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో ఎంతో మంది అభాగ్యులు ప్రాణాలు కోల్పోయిన పాలకులకు మాత్రం చీమకుట్టినట్లు కూడా లేకుండా ఈ ప్రాంత ప్రజల సమస్యలను విస్మరించి స్వంత స్వలాభాల కోసం పాటు పడుతున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది విద్యార్థినీ, యువకులు, ఉద్యోగులు ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే రాష్ట్రాన్ని రాజ్యామేలుతూ రూ.16 వేల కోట్ల మిగులుబడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆస్తులు పెంచుకున్నారే తప్ప రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను పట్టించుకున్న పాపన పోలేదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా కాపాడాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని, రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, అచ్చంపేటలో బీజేపీ జెండా ఎగురవేసి రాష్ట్రాన్ని, ప్రజలను ఆదుకుంటా మన్నారు. నల్లమల్ల ప్రాంతంలో వనమూలికల రిసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వనమూలికల ఔషధాలను తయారు చేసేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వ్యవహారశైలి మారకపోవడంతో సామాన్య ప్రజలపై దాడులు చేస్తూ దుర్భషలాడుతూ అధికారం ఉందనే అహంకారం ప్రదర్శిస్తూ ఎక్కించండిరా బండి అంటూ పోలీసులతో భయభ్రాంతులకు గురి చేస్తూ రాజ్యామేలుతున్నాడు తప్ప నల్లమల్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పం లేదని ఆయన ఎద్దేవా చేశారు. అచ్చంపేటను మరో సిద్ధిపేటగా మారుస్తానని ఎన్నికల్లో సమయంలో ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప ఆచరణలో మాత్రం పెట్టడానికి వీలు కాలేదా అని ఆయన ప్రశ్నించారు. సమస్యలను చెప్పుకునేం దుకు క్యాంప్ కార్యాలయానికి వెళ్తే.. ఓట్లేసి గెలిపించిన ప్రజ లను పట్టించుకోకుండా వారి సమస్యలను పెడచెవిన పెట్టి గాలికి వదిలేస్తున్నారే తప్ప ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. ఆపద ఉందని తెలిసిన... ఆ కుటుంబ సభ్యులు నా దగ్గరకు వచ్చిన... ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు అన్ని విధాల కృషి చేస్తూ ఈ ప్రాంతంలో దేవాలయాలాభివృద్ధి, ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పెట్టుకొని ప్రజల్లో మమేకమై కలిసి పోతున్నానని ఆయన పేర్కొన్నారు. బీజేపీ పార్టీలో టికెట్ల కోసం పైరవీలు జరగవని, ప్రజల్లో ఉన్న ఆధారాభిమానాలను సర్వేలద్వారా తెలుసుకొని టికెట్లను కేటాయిస్తారని ఆయన పేర్కొన్నారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన పాలకులకు తగిన బుద్ది చెప్పి రాష్ట్రంలో కమలం జెండా ఎగురవేసేందుకు అన్ని విధా లుగా వ్యూహారచనలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.



ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న దేవినేని సతీష్ మాదిగ



పలు సేవా కార్యక్రమాలకు విరాళాలు అందజేస్తున్న దృశ్యం

## అభాగ్యులకు అండ... సీఎం రిలీఫ్ ఫండ్

**- ఎంపీ పోతుగంటి రాములు**

**అచ్చంపేట, మే 27 ప్రభాతవార్త:**పేదలు, బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యంతో, ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురై వైద్యం చేయించుకోలేని నిస్సహాయ స్థితిలో ఉండి ప్రాణాలు కోల్పోతున్న వారిని ఆదుకోవాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రవేశ పెట్టి అభాగ్యులకు అండగా నిలుస్తున్నారని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో నియోజకవర్గంలోని పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత లబ్ధిదారులకు అందించారు. లింగాల మండల కేంద్రానికి చెందిన జనార్ధన్‌రెడ్డి రూ.60వేలు, పిర్వటానిపల్లి గ్రామానికి చెందిన బుచ్చయ్యకు రూ.60వేలు, చెన్నారం గ్రామానికి చెందిన బాలకృష్ణారెడ్డి రూ.60వేలు, అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన మహేష్‌కు రూ.20వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ఉన్నారు.



లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

## సీఎం సభా స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**గద్వాల ప్రతినిధి,మే 27 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 12వ తేదీన సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి సీఎం కెసిఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం తెలంగాణ చౌరస్తా సమీపంలో నిర్వహించే భారీ బహిరంగ సభా స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, కౌన్సిలర్లు శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దౌలు, ఎన్‌బి మురళి, టి. శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేష్, వెంకటేష్ పాల్గొన్నారు.



సీఎం సభా స్థలిని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

## పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్..

**నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు**

**కల్వకుర్తి, మే 27 ప్రభాతవార్త:**పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్ అని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు అన్నారు. పేద ప్రజలు కార్పొరేట్‌స్థాయి వైద్యం పొందడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసానిస్తుందని ఆయన తెలిపారు. కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన మొహమ్మద్ జహంగీర్ కుమారుడు మొహమ్మద్ ఇబ్రహీం అనారోగ్యంతో బాధపడుతూ ఆసుప్రతిలో చికిత్స చేయించుకున్నాడు. ఎంపీ పోతుగంటి రాములు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకోగా... బాధితుడికి మంజూరైన రూ.19వేల చెక్కును కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లో ఎంపీ ఆయన నివాసంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. కార్యక్రమంలో ఎర్రవోలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎంపీ పోతుగంటి రాములు

## నాగర్‌కర్నూల్ పట్టణంలో చేప ఆహార ఉత్పత్తుల మేళా...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 27 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ పట్టణంలో బస్టాండ్ సమీపంలో నుండే జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో మృగశిర కార్తీ సందర్భంగా జూన్ 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు చేప ఉత్పత్తుల ఆహారమేళా మత్స్యశాఖ వారిచే నిర్వహిస్తున్నట్లు మత్స్యశాఖ అధికారి బి.లక్ష్మణ్ తెలిపారు. ఇందులో 10 స్టాల్స్‌ను ఏర్పాటు చేసి చేప వంటల్లో అనుభవం ఉన్న వారితో వివిధ రకాల వంటకాలను తయారు చేసి విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున చేపలు, రొయ్యల వంటల తయారీలో మంచి అనుభవం ఉన్న మత్స్యకారులు, మహిళలు, ఔత్సాహికులు ముందస్తుగా నల్లవల్లి రోడ్డులోని జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో స్టాల్స్ కొరకు ధరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 8125316307,8897073207 నెంబర్లకు సంప్రదించాలన్నాని ఆయన సూచించారు.



## ప్రజా శ్రేయస్సే నా ధ్యేయం... అభివృద్ధే నా మతం...

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి**

**కల్వకుర్తి, మే 27 ప్రభాతవార్త:**ప్రజా శ్రేయస్సే నా ధ్యేయం... అభివృద్ధే నా మతమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సేవ చేసుకునే అవకాశం కలిగిందని, ఈ ప్రాంతాన్ని విద్య, వైద్యం,ఉపాధి రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. శనివారం కల్వకుర్తి మండలం మార్చాలగ్రామంలో గ్రామస్తులతో కలిసి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి పర్యటించారు. గ్రామంలోని ప్రతి వాడ వాడన తిరుగుతూ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల విడుదల ఎస్సెస్సీ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన కొంగళ్ల మల్లేష్‌ను చైర్మన్ శాలువాలతో సన్మానించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పులువురిని పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యసేవల కల్పనకు కృషిచేస్తానని కుటుంబసభ్యులకు భరోసానిచ్చారు. కార్యక్రమంలో జిల్లాకాంగ్రెస్ పార్టీనాయకులు నిజామొద్దిన్,ఆదిరాల యాదయ్య, దున్న రామాంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేష్, తిరుపతి, భీరయ్య, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.



తిరుపతయ్యను పరామర్శిస్తున్న చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**వీపనగండ్ల,మే27,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డకు పెళ్లి చేసుకున్న తరువాత కష్టాలు రాకూడదని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తీసుకొచ్చి స్వయంగా తల్లిదండ్రుల బ్యాంక్ ఖాతాలోనే జమ చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. అదే విధంగా మహిళా గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రాల నుండి పోషకాహారం అందజేయడం, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయితే కేసీఆర్ కిట్టు లాంటి ఎన్నో మంచి పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకువచ్చారని ఆయన అన్నారు. అదే విధంగా గోవర్ధనగిరి దగ్గర రెండు కోట్ల ఖర్చుతో కూడిన బ్రిడ్జికి శంకుస్థాపన చేసి రెండు నెలల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్ బూజుల చంద్రకళ, టీఆర్ఎస్ నాయకుడు సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



షాదీ ముబారక్ , కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

## తహసీల్దార్ కార్యాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**వీపనగండ్ల,మే27,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శనివారం తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ.... ప్రభుత్వం రైతులకు రెండు పంటలకు సరిపడినంతగా నీళ్లు అందిస్తున్నారని వానాకాలం , యాసంగిలో పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని 24 గంటల కరెంటు కూడా పంపిణీ చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.... వీపనగండ్ల మండలానికి సుమారు 25 కోట్ల రూపాయలు మంజూరు చేశామని గత నాలుగు సంవత్సరాల కాలంలో రెండు సంవత్సరాలు కరోనా కారణంగా ఇబ్బంది పడ్డ అభివృద్ధిలో మాత్రం ముందు ఉన్నామని అన్నారు. వీపనగండ్ల మండలం గతంలో పోల్చితే అభివృద్ధిలో చాలా ముందుందని గోవర్ధనగిరి నుండి కొల్లాపూర్ వెళ్లే రహదారిని అంత సీసీ పూర్తి చేసుకుని సుందరంగా తీర్చిదిద్దుకున్నామని, పెబ్బేరు నుండి కొల్లాపూర్‌కి వెళ్లే ప్రయాణికులకు ఈ దారి చాలా దగ్గరవుతుందని రవాణా సౌకర్యం కూడా మెరుగవుతుందని హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ , మంత్రి కేటీఆర్ సహకారంతో కొల్లాపూర్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధిలో ముందుందని అన్నారు. సీఎం కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పాండు నాయక్, ఎంపీడీవో కథలప్ప, ఎంపీపీ కమలేశ్వర్‌రావు, గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు , అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వీపనగండ్లలో నూతన తహసీల్దార్ కార్యాలయం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## ఎర్రవల్లి రిజర్వాయర్ ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ..

**-భూ నిర్వాసితులకు అండగా నిలుస్తా...**

**వెల్దండ, మే 27 ప్రభాతవార్త:**డిండి-నార్లపూర్ ప్రాజెక్టులో భాగంగా ఉమ్మడి మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో నిర్మిస్తున్న రిజర్వాయర్ ప్రాంతాన్ని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్‌తో కలిసి పరిశీలించారు. రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందకపోవడంతో, రిజర్వాయర్ పనులు ప్రారంభించకపోవడంతో ప్రాంతాన్ని సందర్శించినట్లు ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు చేసుకొని జీవనం కొనసాగించే రైతులు తమకు ఉన్న పొలాలను రిజర్వాయర్ల కోసం అందించారని, వారి త్యాగం మరువలేనిదని, నష్ట పరిహారంలో అందడం జాప్యం జరిగిందని, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందించేలా చూస్తానన్నారు. రిజర్వాయర్ పనులు ప్రారంభంలో చోటు చేసుకున్న జాప్యాన్ని గ్రహించి త్వరలోనే పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి రైతుకు సీఎం కేసీఆర్ న్యాయం చేస్తారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, సర్పంచ్‌లు రాంచంద్రారెడ్డి, రామకృష్ణ, బీరయ్య, శంకర్‌నాయక్, సాంబయ్యగౌడ్,వెంకటయ్యయాదవ్, ఎండీ.అలీ, అంజయ్య, రాజశేఖర్, హరికిషన్, రాజు, గున్నెళ్ల శ్రీనివాస్, నర్సింహ్మాతో పాటు తదితరులు ఉన్నారు.



రిజర్వాయర్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

## దళితవాడలో సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం..

**అమరచింత,మే27,ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీలోని 5వ వార్డు దళిత కాలనీలో సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని సీపీఐ, ఏఐవైఎఫ్ నాయకులు భాస్కర్ , కుతుబ్ ఆరోపించారు. అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని 5వ వార్డు దళిత కాలనీలో శనివారం సీపీఐ నాయకులు పర్యటించారు. కొన్ని నెలలుగా సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం మధ్యలో ఆగిపోయాయని మహిళలు సీపీఐ నాయకులతో చెప్పారు. మున్సిపాలిటీలోని అన్ని సామూహిక మరుగుదొడ్లు నిర్మాణమై నెలలు గడుస్తున్న ఇక్కడ నిర్మాణానికి నోచుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని భాస్కర్ అన్నారు. మహిళలకు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మున్సిపల్ అధికారులు ఇక్కడ నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాలనీ పక్కలో ఉన్న చెరువు కాలువ నిర్మాణం కోసం 80 లక్షలు మంజూరైన కాలువను నిర్మించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. దళిత కాలనీపై అధికారుల నిర్లక్ష్యాన్ని వారు వ్యతిరేకించారు. వెంటనే ఇక్కడ మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని , అలాగే కాలువ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో దళిత కాలనీ సమస్యలపై ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ , ఏఐవైఎఫ్ నాయకులు అబ్రహాం , శ్యాంసుందర్, రవీందర్, కుతుబ్, ఎర్రన్న, సాలు తో పాటు దళిత కాలనీవాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

## కరువు..వలసలు.. పాలమూరుకు మీరిచ్చిన బహుమానం..!

మొదటి పేజీ తరువాయి భాగం..

మంత్రులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శికుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నె గోవర్ధన్‌రెడ్డి, ముడా చైర్మన్ గంజి వెంకన్న, సర్పంచుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, కలెక్టర్ జి రవినాయక్, ఎస్పీ నరసింహ, డీసీసీబీ మాజీ చైర్మన్ భాస్కర్, ఎంపీటీసీ చించోడ్ అభిమన్యు రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సారికారామ్మోహన్, కౌన్సిలర్లు సతీష్,కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నందకిషోర్‌గౌడ్, ఉమాశంకర్‌గౌడ్, లత, శ్రీశైలమ్మ, చైతన్య చౌహాన్, ముడా డెరెక్టర్లు శ్రీశైలం యాదవ్, ప్రీతం,శ్రీకాంత్, ఇమ్ము, నేతలు నాగిరెడ్డి, సుదర్శన్ గౌడ్, బీకేఆర్, టైగర్ నర్సింహ పాల్గొన్నారు.







### తెలంగాణ వచ్చాకే జడ్చర్ల అభివృద్ధి..!

**గతంలో ఒక్క పార్కు లేకుండె**

**నేడు 30 పార్కులకు స్థలాలు గుర్తింపు 15 పార్కులు అందుబాటులోకి**

**డబుల్ రోడ్డు, డివైడర్ లైటింగ్, ఇంటింటికి తాగునీళ్లు**

**వంద పడకల దవాఖాన ప్రారంభంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

తెలంగాణ వచ్చాక జడ్చర్లల ఎంతో అభివృద్ధి చెందిందని డబుల్ రోడ్డు, లైటింగ్, పార్కులు ఇంటింటికి మంచినీరు, 24 గంటల కరెంటు అందుతుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. జడ్చర్లలో అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరిగిందని చెప్పడం వాళ్ల అవివేకానికే వదిలేస్తునన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని 100 పడకల దవాఖాన ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 ముందు ఒక్క పార్కు లేదని నేడు 30 పార్కులకు స్థలాలు గుర్తించి 15 పార్కులను పూర్తి చేయడం జరిగిందన్నారు. కుంటను మిని ట్యాంక్‌బండ్‌గా మార్చమన్నారు. మండల కేంద్రానికి బిటిరోడ్డు, గ్రామాలకు లింకు రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. మిడ్జిల్ మండలంలో మంత్రి హరీష్‌రావు రాత్రి బసచేసి ప్రాజెక్టును పూర్తిచేసి నీళ్లు ఇచ్చారని గుర్తు చేశారు. త్వరలోనే పాలమూరు ప్రాజెక్టు పూర్తిచేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. ప్రజలు బాగా ఆలోచించాలని జడ్చర్ల నియోజకవర్గం 2014 ముందు ఇప్పుడు ఎట్లా ఉందో గమనించాలని కోరారు. ఎమ్మెల్యే అంటే ఇల్లు ఎక్కడుందో తెలియని నాయకులు కాంగ్రెస్ నాయకత్వం కావాలా, మతకల్లోలాలు లేపే బిజెపి నాయకత్వం కావాలా ప్రజలు ఆలోచించాలన్నారు. జడ్చర్లలో జరిగిన కాంగ్రెస్ సభలో రేవంత్‌రెడ్డి ఇష్టారీతిగా మాట్లాడడం సరికాదని అది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఇక్కడ అభివృద్ధి జరగలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆయనను జడ్పీటిసిగా గెలిపించిన మిడ్జిల్ మండలానికి ఇప్పటివరకు కనీసం ఒక్క రూపాయి పనైనా చేశాడా అని ప్రశ్నించారు. మిడ్జిల్ ప్రజలు మంచి ఉద్దేశంతో మొక్క నాటిన అది నేడు విషపు మొక్కై మన జిల్లా పరువు తీస్తుందన్నారు. మహేంద్రనాథ్ జైపాల్‌రెడ్డి లాంటి గొప్ప గొప్ప నాయకులు నడయాడిన పాలమూరు జిల్లా పరువు తీస్తున్నాడని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి పెద్ద చీటర్ బ్లాక్ మెయిలర్ అని ఫైరయ్యారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**ఆయా శాఖలు ముందస్తు ప్రణాళిక తయారు చేయాలి**

**ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు**

**జిల్లా కలెక్టర్ రవినాయక్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 27 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2 నుండి ప్రారంభం కానున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను మహబూబ్‌నగర్ జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై శనివారం ఆయన జిల్లా, మండల స్థాయి అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్2న రాష్ట్రఅవతరణ దినోత్సవంతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభవుతాయని, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ ఆరోజు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం పతాకావిష్కరణ చేస్తారని తెలిపారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో జిల్లాలో సాధించిన అభివృద్ధిపై మంత్రి సందేశాన్ని రూపొందించాలని ముఖ్య ప్రణాళిక అధికారిని ఆయన ఆదేశించారు. జూన్ 22న అమరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆ రోజు ఉదయం 11 గం.లకు ఊరూరా గ్రామ పంచాయతీలో సమావేశంలో నిర్వహించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించాలని చెప్పారు. ఇదే విధంగా అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్తులు, అన్నింటిలో జిల్లా కేంద్రంలో శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించాలన్నారు. జూన్ 2 నుంచి జూన్ 22 వరకు రోజువారి కార్యక్రమాలను విజయవంతంగా ఎలాంటి ఆటంకం లేకుండా,నిర్లక్ష్యం ప్రదర్శించకుండా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి ఆదేశాల మేరకు పూర్తి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని, అందువలన ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలపై ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని ఉంచాల్సిందిగా ఆయన ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు ఈ విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.



విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

## నేడు పెద్దరాజమూర్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**-హాజరుకానున్న మంత్రి,ఎమ్మెల్యే**

**దేవరకద్ర,మే 27 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం పెద్దరాజమూర్‌లో ఆదివారం బాబాసాహబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం 11గంటలకు జరుగు ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్,ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అలాగే ఈ కార్యక్రమానికి ఐపిఎస్ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ కూడ హాజరవుతున్నారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**వంగూరు, మే 27 ప్రభాతవార్త:**వంగూరు మండలం ఉల్పర గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్‌రావు ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మల్లయ్య, ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్, మొహమ్మద్ గౌస్‌లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన గ్రామకమిటీకి పండిత్‌రావు నియామకపత్రాన్ని అందించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో మండలఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, నాయకులు పాండు,కృష్ణారెడ్డి, లింగమయ్య, ప్రభాకర్‌రెడ్డి, ఊషన్న, వెంకటయ్య, కేశవులు, లక్ష్మయ్య, మడేల్, జంగయ్య ఉన్నారు.



## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,మే27 ప్రభాతవార్త:**దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు శుక్రవారం 45 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ. 2019 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1709 ధర పలికింది.అలాగే 23 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1509 ధర పలికింది. అలాగే అతితక్కువగా కూడ అంతే ధర పలికింది. అలాగే 8 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5309 ధర పలికింది.అతితక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్‌అధికారులు తెలిపారు.

## తిరుమల సన్నిధిలో పబ్బతి భజన భక్తులు

**గండీడ్,మే 27 ప్రభాతవార్త :** గండీడ్ మండలంలోని కొంరెడ్డిపల్లి పబ్బతి ఆంజనేయస్వామి భజన బృందం హరినామ సంకీర్తన మండలికి చెందిన 10 మంది భజన భక్తులు శనివారం తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరినామ సంకీర్తన భజన చేశారు. కేశవులు,శ్రీను,రాజు,ఆంజనేయులు, రామకృష్ణ, వెంకటయ్య, రాములు, కురుమయ్య, పెంటయ్య, కృష్ణయ్య,నారాయణ పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురై ఉపాధి కూలి మృతి...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 27 ప్రభాతవార్త:**వడదెబ్బకు గురై ఉపాధి కూలి మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం బిజినపల్లి మండలం వెలుగొండ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వెలుగొండ గ్రామానికి చెందిన బొంత వెంకటయ్య(57) అనే వ్యక్తి రోజు వారిగా గ్రామంలో చేపడుతున్న ఉపాధి కూలీ పనులకు వెళ్లి పనులు చేస్తున్న క్రమంలో ఎండతీవ్రతకు గురై అక్కడికక్కడే స్పృహ కోల్పోయాడు. గమనించిన తోటి కూలీలు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా...వైద్యులు పరీక్షించి వెంకటయ్య అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఎండతీవ్రత తట్టుకోలేక మృతి చెందిన ఉపాధి కూలి బొంత వెంకటయ్య కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

## యూ టర్న్ తీసుకున్న వనపర్తి జడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి భాగం...

తాను పార్టీకి రాజీనామా చేసిన ఈ రెండు నెలల్లో ఏ ఒక్క రోజు పార్టీని గానీ మంత్రి నిరంజన్‌రెడ్డిని గానీ ఎక్కడ విమర్శించలేదని ఆయన గుర్తు చేశారు. ఇక నుండి బీఆర్ఎస్ లోనే సంపూర్ణంగా కొనసాగుతానని జడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు కోటేశ్వర్‌రెడ్డి, ఎర్ర శ్రీను, నందిమల్ల శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ..

**రాష్ట్రం మొత్తాన్ని దోచుకుతింటున్న ముఖ్యమంత్రి కెసిఆర్**

**ధరూర్,మే27 ప్రభాతవార్త:**మండల పరిధిలోని పెద్దపాడు, చిన్నపాడు, బీంపురం, సొంపురం, పారుచర్ల, దొర్నాల, గుర్రంపల్లి, మన్నపురం గ్రామాల్లో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ బిజెపి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఎంతో మంది అమరవీరుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం దోచుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్ దేశం మొత్తం అన్ని రాజకీయ పార్టీలకు ఖర్చుపెట్టే అంత డబ్బు కెసిఆర్‌కు ఎక్కడినుండి వచ్చిందని ప్రశ్నించారు. కెసిఆర్ ఎన్ని నాటకాలు ఆడినా ప్రజలు ఇక నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజలు బిజెపి పార్టీ రావాలని కోరుకుంటున్నారన్నారు. అవినీతిమయమైన కెసిఆర్ కుటుంబాన్ని రాష్ట్రం నుండి తరిమేసి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న మోడీ పరిపాలన తీసుకురావాలని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నాడని, రాబోయే ఎన్నికల్లో కెసిఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. కెసిఆర్‌కు రైతులపై చిత్తశుద్ధి లేదని ఉచిత ఎరువులు ఇస్తానని చెప్పి ఎన్ని సంవత్సరాలు అయింది. కెసిఆర్ ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. ఉచిత ఎరువులని చెప్పి మోసం చేశాడన్నారు. ఎకరాకు 20 వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం సబ్సిడి ఇస్తుంది. ఎకరాకు 6వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. రైతులకు సబ్సిడీలు బంద్‌చేసి రైతుబంధు ఇస్తున్నాడు. ప్రధానమంత్రి నరెంద్రమోడీ దాదాపు యూరియా మీద 3 వేలు ఉంటే కేవలం 300లకే డిఎపి కూడా దాదాపు రూ.2500 డిఎపి సగం సబ్సిడి ఇచ్చి అన్ని ఎరువులపై కేంద్రం సబ్సిడి భరిస్తుందన్నారు.



# వచ్చిపోయే కరెంటుతో ఇబ్బందులు

- పంట పొలాల్లో నీళ్లు తడవక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు
- చిన్నగాలి వచ్చినా బ్రేక్‌డౌన్ అవుతున్న సబ్‌స్టేషన్?
- రాత్రుల్లో ఇబ్బందులు పడుతున్న రెండు గ్రామాల ప్రజలు



మన్నాపురం సబ్ స్టేషన్

**గద్వాల ప్రతినిధి, మే 27 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం మన్నపురం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మన్నాపురం పారుచర్ల చిన్న పాడు 11 కెవి ఫీడర్లలో చిన్నపాడు ఫీడర్ పనులు మధ్యలో ఆపివేసి, చిన్న పాడు ఫీడ ర్‌కు కరెంటు ఇవ్వకుండా కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడని రైతులు మన్నాపురం, పార్చర్ల ఫీడర్ కరెంటు వినియోగించుకుంటున్న రెండు గ్రామాల రైతులు పంట పొలాల్లో నీళ్ల తడవక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రెండు ఫీడర్లు 11 కెవి లైన్ల బ్రేక్‌డౌన్ ఎక్కువగా అవుతున్నవి. దీని వల్ల కరెంటు వస్తుంది, పోతుంది. మోటార్లు ఎక్కువగా కాలిపోతున్నాయి. పంట పొలాలు ఎండిపోతు న్నాయి,తెలంగాణ ప్రభుత్వం రైతుల మేలు కొరకు 24 గంటల కరెంటు అది కూడా నాణ్యమైన కరెంటు ఇస్తుంది. మరి కరెంటు, మన్నాపురం సబ్ స్టేషన్ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ ఒక ఫీడర్‌ను బందుపెట్టి,రెండు ఫీడర్లపై మూడు ఫీడర్ల భారం వేయడం వలన కరెంటులో ఓల్టేజీ వస్తుంది.11 కెవి ఫీడర్ విద్యుత్ సమస్య చిన్నపాడు ఫీడర్‌ను జిల్లా విద్యుత్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి మన్నాపురం సబ్ స్టేషన్‌లో చిన్నపాడు ఫీడర్ సమస్యను పరిష్కరించగలరని రెండు ఫీడర్ల గ్రామాల రైతులు కోరుతున్నారు.

# ప్రజలకు న్యాయ సేవలపై అవగాహన కల్పించాలి

◆జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి జి.శ్రీనివాస్




మాట్లాడుతున్న జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి జి.శ్రీనివాస్

**మక్తల్,మే27 ప్రభాతవార్త:** రైతులకు, ప్రజలకు న్యాయ సేవలపై అవగాహన కల్పించాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి జి.శ్రీనివాస్ అన్నారు.సెక్రెటరీ జి. శ్రీనివాస్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో పిఎల్‌వీల శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఇంకా (పిల్లలకు పిల్లల స్నేహపూర్వక న్యాయ సేవలు వారి రక్షణ, మానసిక, వికలాంగులకు న్యాయ సే, పేదరిక నిర్మూలన పథకాల ప్రభావవంతమైన అమలు పథకాలు, ప్రొటెక్షన్స్, అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ట్రైబల్ రైట్స్ స్కీమ్, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, మాదక ద్రవ్యాల నిర్మూలన బాధితులకు చట్టపరమైన సేవలు, సీనియర్ సిటిజన్‌లకు చట్టపరమైన సేవలు, యాసిడ్ దాడుల బాధితులకు న్యాయసేవలు వాటి పథకాలు) రైతు చట్టాలువాటి సమస్యలపై ప్యారా లీగల్ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇటీవల ఏర్పాటు చేసిన అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సింగారంలో రైతు వేదికలలో ఏర్పాటు చేయడం జరిగింది.అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారం అయ్యేటట్లుగా సలహాలు సూచనలు ఇస్తారు. ఇది పూర్తిగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి పర్యవేక్షణలో ఉంటుంది. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పిఎల్‌విలు స్వచ్ఛందంగా రైతులకు న్యాయ సలహాలు సూచనలు ఇస్తారు. అందుకని ఈ సదవకాశాన్ని రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని వారు కోరారు.

# మద్యం సేవించి జీవితాలు నాశనం చేసుకోవద్దు



కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ సీతయ్య

**మక్తల్,మే 27 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మక్తల్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తులకు సిఐ సీతయ్య, ఎస్సై పర్వతాలు మక్తల్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని రోడ్డు ప్రమాదాలకు గురై జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. ఒక ఇంట్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం జీవనాధారం లేకుండా రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. కావున వాహనాలు నడిపే వ్యక్తులు ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపద్దని తెలిపారు. మద్యం సేవించి మరోసారి పట్టుబడితే జరిమానాతో పాటు జైలుశిక్ష విధించడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్యకారణం ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, మద్యపానం సేవించి వాహనాల నడపడం వల్ల అవతల వ్యక్తి సరైన దారిలో వెళ్లిన మద్యపానం సేవించిన వ్యక్తి రాంగ్ రూట్లో వెళ్లి లేదా మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. కావున మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సిఐ సీతయ్య కౌన్సిలింగ్ నిర్వహించారు.

# విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత



సాయికిరణ్‌ను సన్మానిస్తున్న పాపిశెట్టి రాము

**వెల్దండ, మే 27 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన సున్నపు సాయికిరణ్ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ బైపీసీ పూర్తి చేశాడు. చదువుకు పేదరికం అడ్డు రావడంతో దాతల కోసం ఎదురు చూస్తుండగా... ఆమనగల్లు మున్సిపాలిటికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకులు పాపిశెట్టి రాము శనివారం సాయికిరణ్‌ను శాలువాలతో సన్మానించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో విద్యాభివృద్ధికి మరిన్ని సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఆర్థిక ఇబ్బందులతో చదువును నిలిపివేయకూడదన్నారు.అదే విధంగా బొల్లంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద బాలస్వామి ఇంటిపైకప్పు రేకులు ఎగిరిపోవడంతో పాపిశెట్టి రాము ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో పూరి రమేష్, చెర్క రాజశేఖర్, శ్రీనునాయక్, భీమరాజుతో పాటు తదితరులు ఉన్నారు.

# దేశం గర్వపడేలా దశాబ్ది ఉత్సవాలు



బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడి

**వెల్దండ, మే27 ప్రభాతవార్త:** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు పదేళ్ల ప్రగతిని చాటుతూ దేశం గర్వపడేలా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో 21 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో ప్రజలందరు భాగస్వాములు కావాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథ కాలు అందుతున్నాయని, కనివినీ ఎరుగని పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందన్నారు.

# ఎస్‌బీఐ మినీ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



మినీ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**వెల్దండ, మే 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో ఎస్‌బీఐ మినీ బ్యాంక్ సేవలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ వెల్దండ బ్యాంక్ మేనేజర్ రాములునాయక్, స్టేట్ కోఆర్డినేటర్ రాజులు అన్నారు. నిర్వాహకులు రాజుతో కలిసి రాచూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ బ్యాంక్‌ను రాములునాయక్, రాజులు ప్రారంభించారు. కార్యక్రమంలో గున్నెళ్ల శ్రీనివాస్, బాలకృష్ణ, శంకర్,పాండు, దేవేందర్,శంకర్,కృష్ణ, మహిళా సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

# హజ్ యాత్రలో నాగర్‌కర్నూల్ ప్రజల సౌభాగ్యం కోసం ప్రార్థించాలి

◆మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన
◆విజయవంతంగా శిక్షణ శిబిరాలు
◆జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఫరీద్ అహ్మెద్



హజ్ యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన టీకా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన భాస్కర్



టీకా వేసుకుంటున్న హజ్ యాత్రికుడు సర్తాజ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 27 ప్రభాతవార్త:** పవిత్ర హజ్ యాత్ర కోసం నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి వెళ్తున్న యాత్రికులు నాగర్‌కర్నూల్ ప్రాంత ప్రజల సంక్షేమం, సౌభాగ్యం కోసం ఈ ప్రాంతం అన్ని రంగాల్లో ముందుండాలని అల్లాతో ప్రార్థించాలని మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన భాస్కర్‌గౌడ్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటి పరిధిలోని ఉయ్యాలవాడ జెఎస్ గార్డెన్‌లో జిల్లాలోని హజ్ యాత్రికులకు శిక్షణ శిబిరంతో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ ముస్లింలకు హజ్ యాత్ర ఎంతో పవిత్రమైందని,నిష్టతో కోరుకున్న కోరికలను అల్లా తీరుస్తారని ప్రగాఢ నమ్మకమన్నారు. ఈ ప్రాంత ప్రజల సుఖ సంతోషాల కోసం ప్రార్థించాలని కోరారు. అనంతరం టీకా శిబిరాన్ని ప్రారంభించి యాత్రికులకు టీకాలు వేశారు. అంతకు ముందు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఫరీద్ అహ్మెద్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌తో పాటు కల్వకుర్తిలో హజ్ యాత్ర కోసం వెళ్తున్న వారి కోసం శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. హజ్ యాత్రకు వెళ్లే వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులతో పాటు ధరఖాస్తు చేసుకోవానికి అవసరమైన ధృవపత్రాలు, ఇతర అంశాలపై శిక్షణ ఇచ్చి, ప్రతి యేడాది మాదిరిగానే ఈ యేడాది కూడా దిగ్విజయంగా శిక్షణ శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. 18 మందికి టీకాలు వేశారు. కొరంపేట మదర్సాకు చెందిన మౌల్వి హఫీజ్ తస్లీం అన్సారీ హజ్ యాత్రికులకు శిక్షణ ఇచ్చారు. పవిత్ర హజ్ యాత్రలో అనుసరించాల్సిన అంశాలను వివరించారు. నిష్టతో హజ్ యాత్ర పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో ముస్లిం అడ్వైజరి కమిటీ ఉపాధ్యక్షులు యాఖుబ్ బిన్ బావాజీర్, అల్హాజ్ మహమ్మద్ సాధిక్ పాషా, జామే మస్జిద్ ఇమామ్ అబ్దుల్ హక్, హాఫీజ్ మొహమ్మద్ మహబూబ్ అలీ, మొహమ్మద్ ఇబ్రహీం, అలీ, మొహమ్మద్ షంషీర్‌ఖాన్, వకీల్ మౌలానా, మొహమ్మద్ మక్సూద్,ఫయాజ్ ఖాన్, యూసుఫ్ గిలిమి, ఏజాజ్ అహ్మెద్, అబ్దుల్ షకుర్, అబ్దుల్ హమీద్, సలీం, కౌన్సిలర్ ఇస్తాక్ మియా, జిల్లాలోని హజ్ యాత్రికులు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సీసీ రోడ్డు పనులకు రూ.5లక్షల ప్రొసిడింగ్ కాపీ అందజేత



ప్రొసిడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, మే 27 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షల నిధులను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోపాల్‌నాయక్‌కు ప్రొసిడింగ్ కాపీని అందించారు. ఈ సందర్భంగా గోపాల్‌నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్, రైతు సమన్వయసమితి కన్వీనర్ భాస్కర్‌రావు, రాజు, తదితరులు ఉన్నారు.

# విచారణ చేసిన అధికారులు

**మక్తల్,మే 27 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం క్యాతన్‌పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను సిసి రోడ్డు పనులకు, అధికార పార్టీ మీటింగ్‌లకు తీసుకువెళ్లినందుకు గ్రామస్తులుపై అధికారులకు ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా శనివారం డిఎల్‌పిఓ సుధాకర్‌రెడ్డి, ఎంపిడిఓ శశికళలు గ్రామానికి విచారణకు రావడం జరిగింది. ఫిర్యాదుదారులు సాక్ష్యాలు, ఫొటో విడియోలు అధికారులకు చూయించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ హిమాలయ రెస్టారెంట్ ప్రారంభం



**మహబూబ్‌నగరన్ ప్రతినిధి,మే27, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సి పాలిటీలోని కల్వకుర్తిలో రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ హిమాలయ రెస్టారెంట్‌ను మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. 100పడకల దవాఖాన దవాఖాన ప్రారంభానికి వచ్చిన మంత్రులు కార్యక్రమం అనంతరం రెస్టారెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు వాల్యా నాయక్, ఎర్రోళ్ల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మిరవీందర్,వైస్‌చైర్ పర్సన్‌సారికారామ్మోహన్,కౌన్సిలర్లు, ముడా డైరెక్టర్లు,సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# కోటకొండ, బూనీడు బస్సును పునరుద్ధరించాలి



**మక్తల్,మే27 ప్రభాతవార్త :** గత వారం రోజుల నుండి కోటకొండ బూనీడు బస్సును రద్దు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కోటకొండ, బూనీడ్ బస్సును పునరుద్ధరించాలని చెప్పి నారాయణపేట డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. కోటకొండ గ్రామసర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ గతవారం రోజుల నుంచి బస్సును రద్దు చేయడంతో పక్కన గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని డిపో మేనేజర్ స్పందించి కోటకొండ బూనీడ్ బస్సు తిరిగి పునరుద్ధరించాలని చెప్పి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ డివిజన్ నాయకులు హాజీ, ప్రగతిశీల యువజన సంఘం సహాయ కార్యదర్శి సలీం, కార్యవర్గ సభ్యులు, ఇస్మాయిల్, మాణిక్‌రావు పాల్గొన్నారు.

మహజన్ సంపర్క్ అభియాన్ ద్వారా

# మోదీ సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలియజేస్తాం

- బీజేపీ నాయకులు బి.కష్ణ, పెద్దిరాజు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ

**వనపర్తి టౌన్,మే27,ప్రభాతవార్త:** ఈనెల 30వ తేదీ నుండి మహజన్ సంపర్క్ అభియాన్ ద్వారా మోదీ సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలియజేస్తామని బీజేపీ నాయకులు బి.కష్ణ, పెద్దిరాజు లు పేర్కొన్నారు. వనపర్తి మండల కార్యవర్గ సమావేశం మండల ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ మాట్లాడుతూ... ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి మే 30వ తేదీ నాటికి 9ఏళ్లు విజయవంతంగా పూర్తి చేసుకోవడం 20 కోట్ల బీజేపీ కార్యకర్తలకు గర్వకారణమని వారన్నారు. మే 30 నుండి మహజన్ సంపర్క్ అభియాన్ ద్వారా వనపర్తి మండలంలోని జూన్ 21న యోగా దినోత్సవం, మండలంలోని వివిధ వర్గాలతో, స్వచ్ఛంద సంస్థలు, పరివార సంస్థల సహకారంతో పార్టీలకు అతీతంగా పది కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జీ పెద్దిరాజు మాట్లాడుతూ...శక్తి కేంద్రం స్థాయిలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల సమ్మేళనాన్ని నిర్వహించాలని తప్పనిసరిగా జాతీయ, రాష్ట్ర , జిల్లాస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొనేలా చూడాలని, ప్రతి శక్తి కేంద్రంలో లబ్ధిదారుల సమ్మేళనం నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ బూత్ స్థాయిలో ఏడు రోజుల పాటు మీకు కేటాయించిన బూతులలో ఇంటింటి ప్రచారంలో ప్రతి ఒక్కరు ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాలని, మిస్డ్ కాల్ ఇస్తు ఫోటోలను లింకుకు అప్‌లోడ్ చేయాలని, బీజేపీ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ జూన్ 23న మండలంలోని 39 పోలింగ్ బూత్‌లో ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగం స్క్రీన్ లేదా టీవీలు ఏర్పాటు చేసి వీక్షించే విధంగా యోజన చేయాలని, జూన్ 25న జరిగే మన్‌కీ బాత్‌ప్రతి బూత్‌లో వీక్షించే విధంగా యోజన నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జె.బి వెంకట్, ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు వాకిటి సుదర్శన్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రాకేష్ రెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్ నాయక్, జైపాల్‌రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడు రవి నాయక్,మధుసూదన్ రెడ్డి, గాంధీ, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు తరలివెళ్లిన జిల్లా క్రీడాకారులు



రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు తరలివెళ్తున్న బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న డీఈఓ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే27 ప్రభాతవార్త:** మారుమూల గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు క్రీడలను బలోపేతం చేసేందుకు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ పోటీలు నిర్వహించడం క్రీడాకారులకు ఎంతగానో దోహద పడుతుందని జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు అన్నారు.శనివారం సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో 11 క్రీడల్లో పాల్గొనే 21 జట్ల నుంచి 143 మంది క్రీడాకారులు రెండు బస్సుల్లో హైదరాబాద్‌కు తరళివెళ్లినసందర్భంగా డీఈఓ గోవింద రాజులు, డిస్టిక్ స్పోర్ట్స్ అధికారి నటరాజులు లాంఛనంగా జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ పట్టుదల, చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా నుంచి 143 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్‌ఫెడరేషన్ కార్యదర్శి పాండు, ఎస్‌పీసీ కార్యదర్శి ప్రసాద్ గౌడ్,వ్యాయామ ఉపాధ్యాయులుసీతరాంనాయక్, శేఖర్‌బాబు, సుభాషిణి, కార్యాలయ సిబ్బంది అమరేందర్, కృష్ణ తదితరులు ఉన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

◆సిఐ రవిబాబు




నకిలీ విత్తనాలను పట్టుకున్న సిఐ

**నారాయణపేట ప్రతినిధి,మే27 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో మాణిక్యం రాఘవేందర్ తండ్రి బిచ్చయ్యకు చెందిన గౌరీశంకర్ ఫర్టిలైజర్ సీడ్స్ షాపులో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా లూజ్ కల్తీ విత్తనాలు రైతులకు అమ్ముతున్నాడనే పక్కా సమాచారంతో నారాయణపేట సిఐ రవిబాబు, ఎస్సై 2 చంద్రశేఖర్‌లు గౌరీశంకర్ ఫర్టిలైజర్ దుకాణంపై దాడులు నిర్వహించి తెల్ల కందులు 76 కిలోలు, పెసర్లు 64 కిలోలు, ఎర్రకందులు 101 కిలోలు లూజ్ కల్తీ విత్తనాలను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి వ్యవసాయ అధికారి క్రాంతి ప్రదీప్‌కుమార్ పంచనామా అనంతరం నిందితుడు మాణిక్యం రాఘవేందర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రవిబాబు మాటాడుతూ నారాయణపేట సర్కిల్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా నకిలీవిత్తనాలు, నాసిరకం ఎరువులను రైతులకు అమ్మినా, రవాణా చేసిన, నిల్వ ఉంచిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు.

# శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్టాపన



శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అవ్వ దేవాలయం

**నారాయణపేట ప్రతినిధి,మే27 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక పెద్దచెరువు సమీపంలో గల ఈదమ్మ అవ్వగుడి ప్రతిష్టాపన, తేది 30.05.2023 మంగళవారం రోజు నిర్వహించనున్నారు. పూజా కార్యక్రమాలలో 28వ తేదీ ఉదయం 5 గం.లకు పడమటి ఆంజనేయస్వామి దేవాలయం నుండి విగ్రహాల ఊరేగింపు, ఉదయం 8 గం.లకు జలాదివాసం, 29న సోమవారం ధాన్యాధివాసం,30వ తేదీ మంగళవారం ఉదయం8.15గం.లకు విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పూజా కార్యక్రమాలన్ని బ్రాహ్మణ వేద పండితుల ద్వారా నిర్వహించడును. భక్తాదులందరు విగ్రహాల ప్రతిష్టా పనలో ఎటువంటి జంతు బలిదానం ఇవ్వకుండా భక్ష్యాలు(శాఖాహారం)తో నైవేద్యం సమర్పించాలని శ్రీశ్రీశ్రీ ఈదమ్మ దేవాలయ కమిటి నిర్వాహకులు సూచించారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ రేవతి రాజశేఖర్

**వెల్దండ, మే27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెర్కూర్ గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ చెర్క రేవతి రాజశేఖర్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి రూ.4లక్షల నిధులచే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపడుతున్నామని, ఎమ్మెల్సీ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌నాయక్, వార్డు సభ్యులు భీమరాజు, లాలయ్య, చంద్రమౌళి, రాజు తదితరులు ఉన్నారు.

# వీరశైవ లింగాయత్తులచే మహార్యాలీ

**ధరూర్,మే 27 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్ ఆత్మీయ బంధువులకు శరణు శరణార్థి నేడు వీరశైవ లింగాయత్ మహార్యాలీ విజయవంతం కొరకు శనివారం గద్వాల, ధరూర,గట్టు,కెటిదొడ్డి మండలాలలో పల్లె పల్లెకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేయనైనది. అందరు సహకరించి ఈ ర్యాలీని జయప్రదం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కవీరశైవ లింగాయతులదేనని అ ర్యాలీ ముఖ్య ఉద్దేశం వీరశైవలి లింగాయత్తుల ఐక్యత రాజకీయ పదవులలో సముచిత స్థానం కల్పించుట, వీరశైవ లింగాయత్‌లకు ఆర్థిక తోడ్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం, పెండింగ్‌లో ఉన్న ఓబిసి అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి సాధించడం తెలంగాణలో అన్ని మండలాలలో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మహాత్మ బసవేశ్వరుని విగ్రహం నెలకొల్పుట బసవ భవనాలు నిర్మించుటఈ పై హక్కుల సాధనకు మనము గతంలో విజయవంతం చేసుకున్న వీరశైవ శంఖారావము స్ఫూర్తిగా తీసుకుని అన్ని సమాజాలు ఏకాతాటిపైకి వచ్చి సంఘాలు సమాజ పెద్దల ఆధ్వర్యంలో 10 లక్షల వీరశైవ లింగాయత్‌లచే మహార్యాలీ ఏర్పాటుకు సంకల్పం జరిగింది. 4.6.2023 ఆదివారం ఉదయం 10 గం.లకు స్థలం ఎగ్జిబిషన్ గ్రౌండ్, నాంపల్లి హైదరాబాద్ నిర్వహిం చడం జరుగుతుంది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర, జిల్లా, పట్టణ మండల సంఘ నాయకులు పాల్గొంటున్నారు. కావున వీరశైవ లింగాయత్ బంధు వులందరు పెద్దఎత్తున పాల్గొని ఈ సన్నా హక సమావేశం విజయవంతం చేయాలని కోరారు.

వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE
★ PLOT FOR SALE: 175 SQ. YD. NORTH EAST CORNER PLOT IN JADCHERLA KVMPT
CALL - 9948124949
(Ro.No. 8304)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, మే27, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండ మైసమ్మ దైవాలయం వద్ద ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈవేడుకకు పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. తెలం గాణ వచ్చాక ఆలయాల అభివృద్ధి జరుగుతున్నదన్నారు.
**14మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ:** మహబూబ్‌నగర్, ఏనుగొండ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయిన 14 మందికి ఇండ్ల స్థలాల పట్టాలను మంత్రి శనివారం మహబూబ్‌నగర్ క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. నాడు పెద్దమనస్సుతో రహదారి విస్తరణకు సహకరించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికీ ఏ ఆపద వచ్చినా అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నామని నాటికి నేటికీ తేడాను ప్రజలు గమనించాలన్నారు. గతంలో 14రోజులకు ఒకసారి తాగునీరు వచ్చేదని, నేడు మిషన్ ఇంటింటికీ నల్లాలతో నిత్యం మిషన్ భగీరథ జలాలు అందజేస్తున్నామన్నారు. స్థానికంగానే పరిశ్రమలు ఏర్పాటు చేసిన యువతకు ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కోరమోని వెంకటయ్య, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, కౌన్సిలర్లు, నాయకులు చెరుకు శాంతిభూషన్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి

**కోయిల్‌కొండ,మే 27 ప్రభాతవార్త:** మండలంలో ఉన్న రాజునాయక్ తండా గ్రామ పంచాయతీలోని పెద్దతండాకు చెందిన రాజు అనే వ్యక్తి ఆవు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. యజమాని రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ సమీపంలో ఉన్న పొలం దగ్గర విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఉన్న ఐరుకు తగిలి మృతి చెందిందని తెలిపారు. మృతి చెందిన ఆవు ఖరీదు విలువ రూ. 60 వేలు ఉంటుందని తెలిపారు. సమాచారం తెలుసుకున్న పశువైద్యులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన ఆవుకు పోస్టుమార్టం నిర్వహించారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని యజమాని కోరారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

**ఇటిక్యాల,మే 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం విజిలెన్స్ అధికారులు వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కేంద్రంలోని కొనుగోలు తీరును రైతులతో, వ్యవసాయ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. వడ్లు తాలు రకం ఉండడంతో కొనుగోలు కేంద్రం వారు తూర్పారబట్టాలని చెబుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లగా దానిపై ఐకెపి అధికారులతో మాట్లాడతామని వివరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ సాయిశేఖర్, విజయ్‌కుమార్, ఎడిఎ అగ్రికల్చర్,నర్సింహరాజు,సిఐలు వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతుల సమస్యల గురించి తెలుసుకున్నారు.

## ఘనంగా రమాబాయి 88వ వర్ధంతి

**గండీడ్,మే 27 ప్రభాతవార్త :** గండీడ్ మండల కేంద్రంలో రమాబాయి 88వ వర్ధంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. రమాబాయి అంబేద్కర్‌కు ఎన్నో సేవలు చేస్తూ నలుగురు పిల్లలను చంపుకుని కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయురాలు అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోరు కృష్ణయ్య, డీఎస్పీ మండల అధ్యక్షులు పసుల శ్రీనివాస్, కపాపూర్ మాజీ ఎంపిటిసి ఆశన్న, చిట్లపల్లి నాగేష్, రెడ్డిపల్లి రాజేశ్వర్, రామ కృష్ణారెడ్డి, వెన్నచెడు మల్కన్న కుందేటి కిష్టన్న, మెట్టు మైబన్న, హస్నాబాద్ చంద్రయ్య,చెక్క నర్సింలు, బొక్కి కిష్టయ్య, వేపూరి వెంకటయ్య, పాండు నాయక్, హనుమంతు, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన దళిత జర్నలిస్టులు

**మక్తల్,మే 27 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని దళిత జర్నలిస్టులు దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిశారు. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం మక్తల్ నియోజకవర్గంలో ఉన్న 19మంది దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇవ్వాలని మెమోరాండం అందించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ కాసేపు జర్నలిస్టు మిత్రులతో చర్చించారు. ప్రభుత్వం అన్ని విధాల దళిత జర్నలిస్టులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి దళిత జర్నలిస్టులు రుణపడి ఉంటామని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు లింగం, ఉపాధ్యక్షుడు జి. శ్రీనివాసులు, మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు భానుచందర్, ప్రధాన కార్యదర్శి కతలప్పలతో పాటు నియోజకవర్గంలోని దళిత జర్నలిస్టులందరూ పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలి : వనపర్తి జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,మే27,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జూన్ 2వ తేదీ నుండి 21 రోజుల పాటు అందరి సమన్వయంతో ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో జూన్ 2 నుండి నిర్వహించనున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో, పట్టణాలలో,రైతు వేదికలలో జాతీయ గీతాలపనతో ప్రారంభించాలని ఆయన సూచించారు.రైతు వేదికలను మామిడితోరణాలతో, పూలతో, విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించాలని ఆయన తెలిపారు. రైతు వేదికల ప్రాంగణాల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యవసాయ వాఖ కరపత్రాలు , బుక్ లెట్ , పోస్టర్లు వంటి సామాగ్రిని తయారు చేసి , రైతులకు పంపిణీ చేసేలా చూడాలన్నారు. వ్యవసాయ ఉద్యాన కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీలు, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ, మత్స్యకారుల వలలతో రైతులు, మత్స్యకారులు, మహిళలు ఊరేగింపుగా చెరువు కట్ట వద్దకు చేరుకుని ఉత్సవాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఆయా నియోజకవర్గాలలో పింఛన్లు, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాల ఫలితాలపై ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు. వివిధ శాఖల పునర్ వ్యవస్థీకరణ, మెరుగైన సేవలపై,పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి అభివృద్ధిపై దళిత బంధు వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు జరిగిన లబ్ధి, గ్రామంలో చేపట్టిన మౌలిక వసతులపై వివరించాలని ఆయన అన్నారు. తెలంగాణ కవులు, కళాకారులతో కవి సమ్మేళనం నిర్వహించి సాహిత్య అభిమానులు,ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేసేలా చూడాలన్నారు. ప్రజాప్రతినిధులు, విద్యార్థులు వివిధ వర్గాల ప్రజలతో మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్స్,వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల సందర్శన నిర్వహించాలని, ఇంటింటికి నల్లానీరు సరఫరా అవుతున్న తీరును వివరించాలని ఆయన తెలిపారు. గ్రామాలలో, పట్టణాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమంనిర్వహించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఆయన సూచించారు.గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించి,మౌనంపాటించాలని సూచించారు. సాంస్కృతిక కళాకారుల ర్యాలీ నిర్వహించాలన్నారు. వివిధ శాఖల అధికారులు , ప్రజా ప్రతినిధులు ప్రజల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్‌డీవోనరసింహులు,డీపీవో సురేష్ కుమార్, డీఐఈవో జాకీర్ హుస్సేన్, మున్సిపల్‌కమిషనర్‌విక్రమ్‌సింహారెడ్డి,వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎల్‌వోసి అందజేసిన మంత్రికి ధన్యవాదాలు

**పెద్దమందడి,మే27,ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతు మంత్రి నిరంజన్‌రెడ్డిని కోరిన వెంటనే మెరుగైన వైద్య సేవల కోసం రెండున్నర లక్షలు ఎల్‌వోసిని అందజేసిన మంత్రికి మనిగిల్ల గ్రామానికి చెందిన హరిజన వెంకటయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మనిగిల్ల గ్రామానికి చెందిన హరిజన వెంకటయ్య కుటుంబానికి చెందిన సువర్ణకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో కండ్ల ఆపరేషన్ చికిత్స నిమిత్తం రూ.2.50 లక్షల ఎల్‌వోసిని హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి చేతుల మీదుగా శనివారం అందజేయడం జరిగిందని మనిగిల్ల గ్రామ ఉప సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# ప్రజల చెమట చుక్కల నుండి పాట పుట్టింది

**- ప్రముఖ వాగ్గేయకారుడు, కవి జయరాజు**

**వనపర్తి టౌన్,మే27,ప్రభాతవార్త:** పొద్దస్తమానం కూలీనాలి చేసి పని చేసే రైతులు, ప్రజలు, కూలీలు, కార్మికుల చెమట చుక్కల నుండి పాట పుట్టిందని ప్రముఖ వాగ్గేయకారుడు , కవి జయరాజు అన్నారు. శనివారం వనపర్తి పట్టణంలో దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో పాటకు పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు నిర్వాహక అధ్యక్షుడు డి.కృష్ణయ్య



పాటకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి



కవి జయరాజును సన్మానిస్తున్న దృశ్యం

అధ్యక్షత వహించారు. తెలంగాణ సాహిత, ప్రజా నాట్యమండలి, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ పాటకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన జయరాజు మాట్లాడుతూ... పాట ప్రకృతిలోని మానవ సంబంధాలను పెంపొందిస్తుందని, ప్రకృతిని అనుసరించే మానవ జీవితాలు ఉంటాయని అన్నారు. కూలీలు పని చేసేటప్పుడు తమ నోళ్ల నుండి ఆశువుగా వచ్చిందే పాట అన్నారు. పాట జన చైతన్యాన్ని కదిలిస్తుందన్నారు. పాట వల్ల విప్లవాలు వచ్చాయని, పాట వల్ల రాష్ట్రాలు ఏర్పడ్డాయని అన్నారు.తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందాచారి మాట్లాడుతూ... చెమట చుక్కలు చిందించండి రాల్చండే పని జరగదు అన్నారు. చెమట చుక్కల ధారపోసేటప్పుడు పాట పుట్టిందన్నారు. పాట ప్రజల జీవితాలను మేల్కొలిపే విధంగా ఉండాలని ప్రజలలో మానవ సంబంధాలను పెంపొందించే విధంగా ఉండాలన్నారు. కలిసి మెలసి బతుకుతున్న ప్రజల్లో విభేదాలు సృష్టిస్తు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ... సమాజ సంక్షేమం కాంక్షించే పాట, కవిత్వం గొప్పదని అలాంటి రచయితలను, గాయకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని దాదాపు 100 మందికి పైగా గాయకులు హాజరై తమ పాటలు వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి అధ్యక్ష కార్యదర్శులు వేముల ఆనంద్ కట్టా నరసింహ, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్ కుమార్ యాదవ్, తెలంగాణ ప్రజల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్ గుప్తా తో పాటు జానపద కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు దప్పు స్వామి, మెసెజ్ నిర్వాహకులు గంధం నాగరాజు, రాజారామ్ ప్రకాష్, చీర్ల నాగేంద్రం,కాకం ఆంజనేయులు, భూరోజు గిరి రాజాచారి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయకులు అద్భుతమైన కళా ప్రదర్శన నిర్వహించారు. దప్పులు, సంగీవ వాయిద్యాల మధ్యతమ గీతాలను ఆలపించారు. శ్రోతలు అలరింపచేశారు.

# వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను వీడుతున్న ప్రజాప్రతినిధులు

- **తాజాగా మరో ఇద్దరు ఎంపీటీసీలు బీఆర్ఎస్‌కు రాజీనామా**
- **అధికార పార్టీలో నియంత పోకడలు భరించలేకపోతున్నాం**
- **బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు చాలా మంది టచ్‌లో ఉన్నారు**
- **వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,మే27,ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి ప్రజాప్రతినిధుల రాజీనామాల పరంపర కొనసాగుతుంది. గతంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి,వనపర్తి, పెద్దమందడి ఎంపీపీలు కిచ్చారెడ్డి, మేఘారెడ్డి లతో పాటు 11 గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు బీఆర్ఎస్‌కు పెద్దఎత్తునా రాజీనామా చేశారు. శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి యూటర్న్ తీసుకుని తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించగా శనివారం ఉదయం వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి నాయకత్వంలో చందాపూర్ ఎంపీటీసీ చెన్నమ్మ, మెంటపల్లి ఎంపీటీసీ శశిరేఖలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మేఘారెడ్డి , కిచ్చారెడ్డి నాయకత్వంలో పని చేస్తామని వారు ప్రకటించారు. రాజీనామా చేసిన ఎంపీటీసీలు చెన్నమ్మ, శశిరేఖ లు మాట్లాడుతూ... అధికార పార్టీలో మంత్రి నిరంజన్‌రెడ్డి నియంత పోకడలు భరించలేక పోతున్నామని, ఆత్మాభిమానం చంపుకోలేక ఆవేదనతో బీఆర్ఎస్ పార్టీకి రాజీ



బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఎంపీటీసీలు చెన్నమ్మ, శశిరేఖ

నామా చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి మాట్లాడుతూ...అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు నియోజకవర్గంలోని చాలా మంది నాయకులు తమతో టచ్‌లో ఉన్నారని త్వరలోనే అధికార పార్టీ నుండి పెద్ద ఎత్తున వలసలు కొనసాగే అవకాశం ఉందని ఆ పార్టీకి రాజీనామా చేసి తమ వెంట వచ్చేందుకు సిద్ధమవుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాశీంనగర్ ఎంపీటీసీ నాగరాజు, పెద్దగూడెం ఎంపీటీసీ కురుమూర్తి, రాజపేట ఎంపీటీసీ శాంతమ్మ, టీఎంఆర్ యువసేన నాయకులు తదితరులు ఉన్నారు.

# పండుగ వాతావరణంలో దశాబ్ది ఉత్సవాలు

- **జూన్2న సంబురాలు అంబరాన్ని తాకాలి**
- **పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపు**

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, మే27,ప్రభాతవార్త:** జూన్ 2 నుంచి పండుగ వాతావరణలో దశాబ్ది ఉత్సవాలు జరగాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. భూత్పూర్ మండలంలోని అన్నాసాగర్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితోపాటు నియోజక వర్గంలోని ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2న ఉత్సవాల ప్రారంభం,అమరుల నివాళి,పతాకావిష్కరణ నుంచి జూన్ 22న తిరిగి అమరుల నివాళి,అమరుల చిహ్నం ప్రారంభంతో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. రోజువారీ కార్యక్రమాల వారీగా పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. ఆరు దశాబ్దాలపాటు కొనసాగిన పోరాటాలు, త్యాగాల ఫలితంగా పార్లమెంట్ ప్రజాస్వామ్య పంథాలో సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో అనతి కాలంలో దేశం గర్వించేలా పదేండ్లకు చేరుకున్న ప్రస్థానాన్ని అమరుల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ ఘనకీర్తిని చాటిచెప్పేలా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జరపాలని ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రోజువారీ కార్య



పార్టీలో శ్రేణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

క్రమాలు జరుగుతాయని ఏరోజుకు ఏ కార్యక్రమం చేపట్టాలో గ్రామాల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు వివరించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన ప్రతి పనినీ ప్రజలకు అవసరమయ్యే రీతిలో ప్రగతిని వివరించాలన్నారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు.వచ్చే నెల 6న ముఖ్యమంత్రి కేసీఆర్ నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనలకు రానున్న నేపథ్యంలో నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వనపర్తి జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్,ఎంపీపీ కదిరేశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ

- **ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు అందజేస్తాం**
- **ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి చిన్నారెడ్డి**

**వనపర్తి టౌన్,మే27,ప్రభాతవార్త:** హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి వీధిలో మాజీ మంత్రి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్‌ను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.యువత నిరుద్యోగుల జీవితాలు మారాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడమే కాకుండా, ప్రైవేటు రంగంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు ఎకరాకు రైతుబంధు సంవత్సరానికి రూ.15వేలు అందజేస్తామని,ఇంటి నిర్మాణం కోసం బీసీలకు రూ.5 లక్షలు, ఎస్సీలకు రూ.6 లక్షలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు,



హాత్ సే హాత్ జోడో యాత్రలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సమద్, కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దివాకర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి బాబా,ఎస్టీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ ఎల్లన్న, నాయకులు నారాయణ, పెంటన్న, నరహరి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాగి అక్షయ్, రోహిత్, కమర్ మియా,చీర్ల జనార్ధన్, రామ్‌రెడ్డి, శ్రీను, అబ్దుల్లా, రాగివేణు, వెంకటేష్, విజయ్,సీతయ్య,లక్ష్మయ్య, భాస్కర్,నల్లసత్యం, రాజనగరం కృష్ణయ్య, శ్యాంసుందర్, సేవదళ్ వెంకటేష్, జానకి రాములు, మధు, రవి సాగర్, శివకుమార్, కార్తీక్, నరేష్ సాగర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి డాక్టర్ రాజ్‌కుమార్ చేసిన

# అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

**-ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి మోష**

**వనపర్తి వైద్య విభాగం,మే27,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్‌వైజర్ కార్మికుల పొట్ట కొడుతున్న కాంట్రాక్టర్‌పై చర్య తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని కోరిన తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీ) రాష్ట్ర కార్యదర్శిపై వనపర్తి జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి డాక్టర్ రాజ్‌కుమార్ చేసిన అవమానకర అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి మోష డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన ఏఐటీయుసీ ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో మోష మాట్లాడుతూ... వనపర్తి జిల్లా పరిధిలోని రేవల్లి ఆత్మకూరు, వీపనగండ్ల , జల్లాఘణపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో టెండర్ దక్కించుకున్న వెంకటయ్య సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికుల వేతనాల్లో పీఏఫ్ , ఈఎస్ఐ లలో భారీ కోతలపై ఏజెన్సీ ఆగడాలపై దశలవారీగా పలుమార్లు వైద్య అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి కార్మికులు ఆందోళనలు చేసిన కార్మికులకు న్యాయం జరగడం లేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వేతనాలు అందించలేని కాంట్రాక్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రాజ్‌కుమార్‌ను కోరగా ఒక అధికారి అనే బాధ్యత మరిచి ఇష్టానుసారంగా కార్మికుల హక్కులకై నిరంతరం ఉద్యమిస్తున్న కార్మిక హక్కుల నేత సురేష్‌పై భూతులతో దుర్భాషలాడడం సిగ్గుచేటని ఆయన వాపోయారు. డాక్టర్ రాజ్‌కుమార్ ఆసుపత్రుల పర్యవేక్షణలకై వివిధ ఆసుపత్రులకు వెళ్లిన సందర్భంగా అక్కడి కార్మికులు సమస్యలు చెబితే పరిష్కరించాల్సింది పోయి కార్మికులను అగౌరవపరిచే విధంగా ఆయన భాషశైలి ఉందని, కార్మికుల పట్ల కక్షపూరితంగా వ్యవహరి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి మోష

స్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతు వారి తరపున కాంట్రాక్టర్ల ఆగడాలకు ఆజ్యం పోస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. తక్షణమే డాక్టర్ రాజ్‌కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని లేనిచో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ రాష్ట్ర నాయకులు టంగుటూరి నరసింహారెడ్డి, ఏఐటీయుసీఉమ్మడిజిల్లాల నేతలుశివశంకర్,ఆంజనేయులు, శ్రీరాములు, కిరణ్,భాస్కర్, అరుణ, శైలజ, కవిత, పద్మ, సుహాసిని పాల్గొన్నారు.

**జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి డాక్టర్ రాజ్ కుమార్‌ను వివరణ కోరగా...**

కార్మికుల పట్ల నేనెప్పుడు అగౌరవంగా మాట్లాడలేదని అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఈపీఎఫ్, ఈఎస్ఐ, మేమే చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు. నాపై చేస్తున్న ఆరోపణలు నిరాధారణమైనవని ఆయన అన్నారు. నేను ఎక్కడైనా అవినీతికి పాల్పడితే ఆధారాలు బయటపెట్టాలని పేర్కొన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల దగ్గర ఒక్కొక్కరితో యూనియన్ పేరు మీద రూ.1000 వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## బాధితునికి అండ సీఎం రిలీఫ్ ఫండ్

**చిన్నచింతకుంట,మే 27 ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా నింపుతూ అండగా నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కురుమూర్తి గ్రామానికి చెందిన ఎల్లన్న అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ పంజాగుట్టలోని నిజాం ఇన్స్టిట్యూట్‌లో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకుగాను శనివారం అన్నాసాగర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్ష 50 వేల ఎల్ఓసి కాపీని బాధిత కుటుంబానికి జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు తోటరాము, అజయ్‌కుమార్‌రెడ్డి, వట్టెంరాము, మోహన్ పాల్గొన్నారు.

## మూడు మిల్లులపై క్రిమినల్ కేసు నమోదు

**గద్వాల ప్రతినిధి,మే27 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో మూడు రైస్ మిల్లులలో సీఎంఆర్ వడ్ల ఏసికెలు పూర్తి స్థాయిలో నిల్వ లేనందున మూడు మిల్లులపై డిఎం క్రిమినల్ కేసు నమోదు చేశారు. జిల్లాలోని పలు మిల్లులలో టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీ చేపట్టారు.

## ఎస్పీని కలిసిన సీనియర్ సిటిజన్స్

**గద్వాల ప్రతినిధి,మే 27 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె. సృజనను ఎస్పీ కార్యాలయంలో శనివారం సీనియర్ సిటిజన్ సభ్యులు మర్యదపూర్వకంగా కలిశారు. జూన్ 22న తెలంగాణ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 1969 తెలంగాణ ఉద్యమంలో అమరులైన పాశం సర్వరెడ్డి, వేణుగోపాల్ విగ్రహాలను స్థానిక ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి విగ్రహాల దాతగా సమ్మతం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, మున్సిపల్ ఛైర్మన్ బి. కేశవులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని ఎస్పీ కూడా కార్యక్రమానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేయగా జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు మోహన్‌రావు, రామన్‌గౌడ్, కార్యదర్శి భీంసేన్‌రావు, మాజీ కౌన్సిలర్లు, కౌసర్‌బేగ్ పాల్గొన్నారు.

## తిమ్మప్పస్వామి దేవాలయంలో భక్తులకు అన్నదానం

**మల్దకల్,మే 27 ప్రభాతవార్త:** నడిగడ్డ భక్తులే కాక ఇతర రాష్ట్రాల నుండి ఇలవేల్పుగా భావించి కొలిచే మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి పూజలు, అర్చనలు నిర్వహించారు. దేవాలయ ఛైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అందుబాటులో ఉండి దేవాలయ సిబ్బంది సేవలందించారు. దేవస్థానము తరపున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌రావు, పద్మరెడ్డి శ్రీను, హమ్మన్న, వాల్మీకి పూజార్లు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడాలి

**మద్దూరు,మే 27 ప్రభాతవార్త:** మద్దూరు మండల కేంద్రం షా గార్డెన్ బిజెపి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కోట్ల విలువైన భూములను కెసిఆర్ ప్రభుత్వం అమ్ముకుంటున్నాడు, తన అవినీతి డబ్బుతో తిరిగి ఎన్నికలలో ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాడని అన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధిని, ప్రతి గ్రామంలో 5 మంది బిజెపి కార్యకర్తలు ప్రతినిత్యం ప్రజలను కలిసి రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, దౌర్జన్యాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ ప్రాంత రైతులు బాగుపడాలంటే 169 జిఓ అమలు చేస్తూనే సాగునీరు అందు బాటులోకి వస్తుందని అన్నారు. గ్రామాలలో బిజెపి పార్టీ బలపడిందంటే చూసి ఓర్వలేక ఇతర పార్టీలు దాడులు చేస్తున్నాయన్నారు. ఈ దాడులకు భయపడకుండా పార్టీ సిద్ధాంతాన్ని నమ్మి పని చేయాలని అన్నారు. మనం పోరాటం చేస్తేనేనిలబడతామని జిల్లా అధ్యక్షుడు సంబోధించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మదన్, మండలఅధ్యక్షులు శంకర్, ప్రధాన కార్యదర్శిలు టి.సాయిలు, బి.రవికుమార్, మండల ఉపాధ్యక్షులు భరత్, లింగారెడ్డి, కాశప్ప, ఆంజనేయులు, రాములు, సాయిలు,వెంకటయ్య, కనకప్ప, శక్తి కేంద్ర ఇంఛార్జిలు, బూత్ అధ్యక్షులు, ముఖ్య జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించండి

**దేవరకద్ర,మే 27 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గంలోని పలు సమస్యలు పరిష్కరించాలని మంత్రి హరీష్‌రావును ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు.మంత్రి హరీష్‌రావు జడ్చర్ల పట్టణంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గంలో కొత్త సబ్ సెంటర్‌లకు భవనాలు మంజూరు చేయాలని అత్యధిక జనాభా కలిగిన కొత్తకోట, మదనపూర్ మండలాలకు కొత్తకోట మండల కేంద్రంలో సిహెచ్‌సిని తొందరగా ఏర్పాటు చేయాలని ల్యాండ్‌ను గుర్తించడం జరిగిందని తెలిపారు.అలాగే కౌకుంట్ల, మూసాపేట, మదనాపురం మండలాలకు కొత్త అంబులెన్స్‌లు మంజూరు చేయాలని కోరారు.

## బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, మే27, ప్రభాతవార్త:** జడ్చర్లలో వంద పడకల దవాఖాన ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి అత్యధిక స్థాయిలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావడం సంతోషంగా ఉందని మాచారం డిప్యూటీ సర్పంచ్ చిన్నారపల్లి రవి అన్నారు.దవాఖాన ప్రారంభంతో నేటి నుంచి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి రావడం, ఎమర్జెన్సీ,ఐసీయూ,మాతాశిశు సంరక్షణా కేంద్రం ఏర్పాటుతో ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. దవాఖానకు ఏర్పాటును ప్రత్యేక శ్రద్ధతో అందుబాటులోకి తెచ్చిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సవాయిగూడెంలో ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**వనపర్తి ప్రతినిధి,మే27,ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని సవాయిగూడెం గ్రామంలో ఎంపీపీ కిచ్చారెడ్డి తల్లిదండ్రులు సానె నాంచారమ్మ, బక్కారెడ్డి ల స్మారకార్థంగా ఈనెల 11న ప్రారంభించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దాదాపు 50 జట్లు పాల్గొనగా శనివారం ఫైనల్ మ్యాచ్‌లో పెబ్బేరు , అమ్మపల్లి జట్లు పోటీ పడగా పెబ్బేరు జట్టు మొదటి విజేతగా నిలిచింది. రెండవ విజేతగా అమ్మపల్లి జట్టు నిలిచింది. వనపర్తి ఎంపీపీ సానె కిచ్చారెడ్డి, సవాయిగూడెం సర్పంచ్ సానె సువర్ణ పెబ్బేరు జట్టుకు షీల్డ్‌తో పాటు రూ.60వేలు నగదు బహుమతి , అమ్మపల్లి జట్టుకు షీల్డ్‌తో పాటు రూ.25వేలు నగదు బహుమతి ఎంపీపీ కిచ్చారెడ్డి దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణానికి చెందిన ఎండి రహీం, ఎంపీటీసీలు చెన్నమ్మ, శశిరేఖ, నాగరాజు, కురుమూర్తి, శాంతమ్మ, తదితరులు ఉన్నారు.